తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 26 ఫిబ్రవరి 2025



# నేడు హస్తనాపురం శివాలయంలో శివపార్వతుల శాంతి కళ్యాణం



**రామాపురం ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** మండలంలోని హస్తినాపురం గ్రామంలో వెలసిన ప్రఖ్యాత గంగా భవాని సమేత మూలస్థానేశ్వర స్వామి దేవాలయంలో నేడు మహాశివరాత్రి పర్వదినం పుర స్కరించుకొని శివపార్వతుల శాంతి కళ్యాణం జరుగుతున్నట్లు మూలస్థానేశ్వ ర దేవాలయ కమిటీ తెలిపింది ఉదయం ఆరు గంటలకు మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్యన ప్రతి 20 నిమిషాలకు అభి షేకము జరుగుతుందని 10 గంటలకు శివపార్వతుల కళ్యాణము, మధ్యాహ్నం మూడు గంటలకు ఏకాదశ రుద్ర హెూమం రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో మూలవిరాట్టుకు ఏకదశ రుద్రాభి షేకము విశేష కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది వేద మాత ముద్దుబిడ్డయిన విష్ణుభట్ల లక్ష్మీపతి సోమయాజులు ఆధ్వర్యంలో అనేక మంది వేద పండితులచే ఈ మహెూత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ తెలిపింది హెూమంలో ఎవరైనా పాల్గొన దలచిన వారు 2000 రూపా యలు ముందుగా దేవాలయ అకౌంట్లోకి జమ చేసి హెూమంలో పాల్గొన వచ్చునని ఆలయ కమిటీ తెలిపింది

# అన్నదాన సేవలో ప్రజాబలం న్యూస్ ఛానల్ అధినేత చందు నాయక్



**ఉరవకొండ ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** అనంతపురం జిల్లా కేంద్రంలోని సర్వజన హాస్పిటల్ లో మంగళవారం రోజున ప్రజాబలం లైవ్ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో అధినేత ప్రజాబలం చందు నాయక్ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వృదులకు, ఆనాదులకు ప్రజాబలం లైవ్ న్యూస్ ఛానల్ సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు చేస్తూ బాసటగా నిలుస్తోంది. కరోనా సమయం లో చందూ నాయక్ ప్రజల వెంట ఉండి వారికి చేదోడు వాడోడు గా ఉంటూ సేవల%శీ%దించారు.ప్రజల పక్షాన వాకాల్తా పుచ్చుకొని పత్రిక, లైవ్ ఛానల్ సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు సంపాదించుకొంటోంది.అనాథలకు, పండుటాకులకు అన్నదాన సేవల్లో తరించిన చందూ నాయక్ సేవలకు జిల్లా ప్రజలు హాట్సప్ చెబుతున్నారు. సహాబాష్ చందూ నాయక్ అంటూ ప్రశంసల జల్లుల్లో ముంచేత్తారు

# ఉరవకొండ నేర ఘటనలపై చర్యలేవి?

**● స.హ.చ సెక్షన్ 6(1)ద్వారా దరఖాస్తుదారుడు మాలపాటి శ్రీనివాసులు ప్రశ్నల పరంపర ● సెక్షన్ 6 (3)కింద అనంత జిల్లా ఎస్పీకి బదిలీ**



**ఉరవకొండ ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** మునపటి ఎస్ఐ వెంకటస్వామి హయాంలో జరిగిన వరుస 25 నేర సంఘటనలపై తీసుకున్న చర్యల వివరాలు కోరుతూ మాలపాటి శ్రీనివాసులు అనే సహచ దరకాస్తుదారుడు తేదీ 6- 11 -24 నాడు రాష్ట్ర డిజిపి వారికి సహచ లోని సెక్షన్ 6(1) కింద సమాచారం కావాలని అభ్యర్థించారు. రెండవ అంశంగా 2022-2023,2023-2024,2024-2025 సంవత్సరాల్లో ఉరవకొండ స్టేషన్ పరిధిలో జరిగిన ఆస్తుల చోరీలు, గృహ, షాపుల ధ్వంసం చేసి చోరీలు, వాహన చోరీల పూర్తి వివరాలు అలాగే ఆస్తుల రికవరీలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఆ దరఖాస్తులు మాలపాటి శ్రీనివాసులు కోరారు. మూడవ అంశంగా జిల్లాలోనే ఉరవకొండ స్టేషన్ పరిధిలోని ప్రతి ఏడాది దొంగతనాలు నేరాలు పెరగటానికి సమగ్ర కారణాలు తెలపాలన్నారు. నాలుగో అంశంగా నేర నియంత్రణ చర్యల్లో భాగంగా ఏమైనా యాంటి తెఫ్ట్ స్క్వాడ్ ఏర్పాటు చేశారా? తదనుగుణంగా తీసుకున్న చర్యల సంపూర్ణ వివరాలు సమర్పించాలని దరఖాస్తుదారుడు మాలపాటి శ్రీనివాసులు రాష్ట్ర డిజిపిని కోరడమైనది. రాష్ట్ర డిజిపి స్పందించి సహ చట్టం 6 (3 )సెక్షన్ కింద సంబంధిత కోరిన సమాచారాన్ని పొందటానికి అనంత జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వారికి ఆ దరఖాస్తును బదిలీ చేసినట్లు డీజీపీ కార్యాలయం తనకు పంపిన లేఖలో పేర్కొన్నట్లు దరఖాస్తుదారుడు మాలపాటి శ్రీనివాసులు తెలిపారు.

# పాఠశాలల్లో 'ఈగల్' బృందాల పర్యవేక్షణ

**- రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత**

**విజయవాడ ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** ఆంధ్రప్రదేశ్ పాఠశాలల్లో 'ఈగల్' బృందాలు పర్యవేక్షిస్తాయని రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత తెలిపారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆమె ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'ఈగల్ బృందాలు పాఠశాలల్లో గంజాయి, డ్రగ్స్ ఆనవాళ్లు లేకుండా పని చేస్తాయని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి సాగును బాగా నియంత్రించామని, పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళల భద్రతకు శక్తి పేరిట ప్రత్యేక యాప్‌ను తీసుకొస్తామన్నారు.



# స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన జూకంటి శ్రీకాంత్

**● క్రీడపై విద్యార్థులు దృష్టి సారించాలి**



**కూకట్పల్లి ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ స్పోర్ట్స్ మీట్ 2025 పేరుతో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జూకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం టాస్క్ వేసి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో వారికి ఉన్న ఆసక్తిని చూపించుకునే అవకాశం దక్కుతుందని ఆయన తెలియజేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి శుభ పరిణామం అని ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం పాల్గొని విద్యార్థులను ప్రేరేపించేలా వారికి మంచి ప్రగతి సూత్రాలను వివరించారని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ద్వారా క్రీడారంగంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి వారిని మరింత ఉన్నత స్థానానికి తీసుకొని వెళ్లేలా కృషి చేయడానికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో కూకట్ పల్లి టీమ్ నుండి వర్షిత్, రాధా శ్రీ, సందీప్, సుకుమార్, అహ్మద్, అరవింద్, అఖిల్ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడంలో శ్రీకాంత్ ప్రముఖ పాత్రను పోషించారు.

# బాల్య వివాహాలు ఎంత ప్రమాదకరమో తెలుసా?




**గాలివీడు ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** స్థానిక గాలివీడులో రవిచంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు జూనియర్ కళాశాల నందు మంగళవారం నాడు రెడ్స్ సంస్థ సి ఎస్ డబ్ల్యూ భారతమ్మ వారి ఆధ్వర్యములో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చెయ్యకూడదని అలా చెయ్యడం వలన ఆరోగ్య సమస్యలతో పాటు చాలా విధాలుగా నష్టపోతామని బాలికల వయస్సు 18సంవత్సరాలు లోపు బాలుర వయస్సు 21సంవత్సరాలు లోపు ఉంటే దానిని బాల్య వివాహం అంటారు అని తెలియజేశారు. బాల్య వివాహం చేస్తే తల్లి తండ్రులపైన మరియు బంధువుల పైన రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఒక లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది మీ చుట్టు ప్రక్కల ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి తెలియజేయాలని వివరించారు. అదేవిధంగా పాఠశాల ముఖ్య ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్న పిల్లలకు వివాహం చేయడం వలన శా రీరకంగా, మానసికంగా, ఆరోగ్య పరంగా, విద్య పరంగా చాలా నష్ట పోతారని తెలిపారు అలాగే బాల్య వివాహ రహిత ప్రతిజ్ఞ పిల్లల అందరిచేత చేయించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శింటో ఇమ్మానుయేల్, రామక్రిష్ణ, గరుడప్ప మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ హాస్టల్ల నిర్వహణ అక్రమాల ఫిర్యాదుపై లోకాయుక్త విచారణ

**● సుమోటో కంప్లైంట్‌గా కేసు నమోదు**




**కర్నూలు ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా రాష్ట్రంలోని వలస కుటుంబాల నుండి పిల్లల చదువుకు మద్దతుగా సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. ఈ హాస్టళ్లు ఆహారం, వసతి మరియు విద్యాపరమైన సమయాన్ని పిల్లలకు కలగజేస్తాయి. పిల్లలు వారి చదువులకు అంతరాయం లేకుండా కొనసాగేలా సదరు హాస్టళ్లు చూస్తాయి. ఈ హాస్టళ్ల స్వయం సహాయక సమూహాలు మరియు ప్రభుత్వ నిధులతో ఎన్జీఓ లచే నిర్వహించబడుతున్నాయి. ఈ హాస్టళ్లను స్థాపించటానికి ప్రధాన ఉద్దేశ్యం తల్లిదండ్రులు జీవన భ్రుతికోసం దేశంలోని నేరు వేరు ప్రాంతాలకు తాత్కాలిక వలసలు వెళ్లిన సమయాలలో అదే గ్రామంలో ఉన్న వారి పిల్లల చదువులకు ఏవిధమైన అంతరాయం లేకుండా తమ విద్యను కొనసాగించునట్లు సమగ్ర శిక్షా అభియాన్ మరియు విద్యాశాఖ ఈ హాస్టళ్లను పర్యవేక్షించాల్సి వుంటుంది.అయితే సదరు హాస్టళ్ల నిర్వహణలో తీవ్ర అక్రమాలు మరియు నిధుల దుర్వినియోగంపై అనే కథనంపై ఓ పత్రికలో వచ్చిన కథనం ఆధారంగా సుమోటో ఫిర్యాదు నమోదు చేసి" కేసు నంబర్ 486/2025 /బి2 "ఈ ఫిర్యాదును స్వయంగా విచారణగా స్వీకరించి, శ్రీమతి పి.రజని ఉప లోకాయుక్త, ఆంధ్రప్రదేశ్ వారు ఈ వ్యవహారానికి సంబందించిన అంశాన్ని పరిశీలించి సదరు ఆరోపణలపై విచారణ చేపట్టారు. వచ్చిన ఆరోపణల్లో కొన్ని ఇలా ఉన్నాయి.ఆహార నాణ్యత ప్రమాణాల విషయంలో నిర్వాహకులు విఫలమయ్యారు.ఒక్కో హాస్టల్ యొక్క విద్యార్థుల మంజూరు 50 మంది ఉండగా, దాని కంటే హాస్టల్ విద్యార్థుల బలం తక్కువగా ఉంది.కేర్ టేకర్లు, ట్యూటర్లు మరియు వంట చేసేవారు తరుచుగా గైరుహాజరు అవుతున్నారు.విద్యార్థుల యొక్క హాజరు సరిగా లేని ఆదివారాలలో కూడా 90%-95% ఆక్యుపెన్సీ ఉన్నట్లుగా అటెండెన్స్ రిజిస్టరులో చూపిస్తున్నారు.మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు తనికీలు చేసినా ఫలితం లేదు.ప్రతి హాస్టల్ నందు విద్యార్థి ఖర్చులు మరియు సిబ్బంది జీతభత్యాలను కవర్ చేస్తూ, నెలకి 80 వేలు అందుకుంటున్నారు.కొన్ని హాస్టల్స్ కాగితాలపైనే ఉన్నప్పటికీ సదరు హాస్టళ్లకు కూడా నిధులు స్వీకరిస్తూ, నిధులను దుర్వినియోగం చేస్తున్నారు.జిల్లా పరిషత్ లోని రెండు హాస్టళ్లలో 150 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ తనిఖీ చేయగా 15 మంది విద్యార్థులు మాత్రమే కనిపించారు.పై విషయమై రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టరు మరియు సమగ్ర శిక్షా అభియాన్ మరియు కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారికి శ్రీమతి పి.రజని ఉప లోకాయుక్త, ఆంధ్రప్రదేశ్ వారు క్రింద ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం విచారణ జరిపి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, చర్యలు తీసుకుని నివేదిక సమర్పించడానికి తేది 04.04.2025 వరకు గడువు ఇస్తూ, ఈ ఫిర్యాదును వాయిదా వేయడం జరిగింది.





# మహాదేవుని ఆలయ ఉత్సవ కరపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం

**- ఎమ్మెల్యే గూడెంను ఉత్సవాలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ మహాదేవుని ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాల కరపత్రికను ఆవిష్కరించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు.

# మాదిగ అమరుల కుటుంబాలకు దక్కిన అరుదైన గౌరవం

**- అమరుల కుటుంబ సభ్యుల కాళ్ళు కడిగిన మంత్రి దామోదర రాజనర్సింహ**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ ఎమ్మెల్యే, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాదిగ అమరుల కుటుంబ సభ్యుల కాళ్ళు కడిగి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు హైదారాబాద్ లోని టూరిజం ప్లాజా లో జరుగుతున్న మాదిగ అమరుల సంస్మరణ సభలో మంత్రి దామోదర రాజనర్సింహ ఈ విధంగా కాళ్ళు కడిగి అమరుల కుటుంబాలను గౌరవించారు. దలిత కులాల్లో అసమానతల వల్లే ఆందోళనలు, మనస్పర్థలు మొదల య్యాయని అయన అన్నారు. హక్కుల సాధనలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. అమరుల కుటుంబా లకు ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.

# మాజీ మైనారిటీ అధక్షుడు అద్వర్యంలో గ్రీన్ టైగెర్స్ జెర్సీ పంపిణి



**పరకాల, ఫిబ్రవరి 25(తెలుగు వెలుగు):** పరకాల పట్టణానికి చెందిన మైనారిటీ యువకుల గ్రీన్ టైగెర్స్ క్రికెట్ టీం కి జెర్సీ పంపిణి చేసిన మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అలీ. ఇట్టి కార్య క్రమానికి ముఖ్యఅథిదిగా పాల్గొన్నటువంటి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , పరకాల మండల అధ్యక్షలు కట్కూరి దేవేందర్ రెడ్డి , ఇట్టి కార్యక్రమము లో పాల్గొన్న వారు మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునా రాయణ ,పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగారాజు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులూ గుడెల్లి సదన్ ,ఉడుత సంపత్ ,దాసు , డాక్టర్ రోహిత్ ,వెంకటేష్ రాకేష్ లు పాల్గిన్నారు.



